RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

శుక్రవారం 16 మే 2025 quicktodaynews.com 5

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెదిలితే భవిష్యత్తులో వారిపై ఉన్న కేసులు ఎత్తివేత

### తొర్రూర్ డిఎస్పి కృష్ణ కిషోర్





తొర్రూర్, మే 15(క్విక్ టుడే న్యూస్)

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి అలజడులు జరగకుండా ఉండాలని ముందస్తు చర్యలో భాగంగా గురువారం తొర్రూర్ సర్కిల్ పరిధిలోని అయిదు మండలాలకు చెందిన రౌడీ షీటర్లు,సస్పెక్ట్ షీటర్లకు డి.ఎస్.పి శ్రీకృష్ణ కిషోర్ కౌన్సిలింగ్ ఇచ్చారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సత్ప్రవర్తన కలిగి గత కొన్ని సంవత్సరాలుగా ఎలాంటి కేసులలో ఇన్వాల్వ్ కాకుండా ఉన్నటువంటి కొంతమంది రౌడీషీట ర్లు,సస్పెక్ట్ షీటర్లను పరిశీలన అనంతరం జిల్లా ఎస్పీ వారిపై ఉన్నటువంటి షీట్లను తొలగించడం ఎత్తివేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా ఎలాంటి కేసులలో ఇన్వాల్వ్ కాకుండా మంచి ప్రవర్తనతో ఉన్నట్లయితే వాటిని పరిశీలించి భవిష్యత్తులో తొలగించడం జరుగుతుం దని, స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సత్ప్రవర్తనతో మెదలాలని అల జడులు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని రౌడీ షీటర్లను హెచ్చరించారు. .ఈ కార్యక్రమంలో తొర్రూర్ సిఐ టీ.గణేష్,ఎస్సైలు జి.ఉపేందర్, సిహేస్.రమేష్ బాబు,పి.రాజు సురేష్, క్రాంతి కిరణ్ గార్లు పాల్గొన్నారు

# మేడిపల్లిలో విషాదం

**ముగ్గురు పిల్లలతో సహా చెరువులో దూకిన మహిళ**

**తల్లీకూతురు మృతి.. మరో ఇద్దరి చిన్నారుల పరిస్థితి విషమం**

**కుటుంబ కలహాలతో మనస్తాపం చెందిన భార్య**



మేడిపల్లి, మే 15 (క్విక్ టుడే న్యూస్): మేడిపల్లిలో తీవ్ర విషాదం జరిగింది. కుటుంబ కలహాలతో మనస్తాపం చెందిన మహిళ తన ముగ్గురు కూతుళ్లతో సహా చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. సమీప బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకల్ మండలం కన్మనూరు గ్రామానికి చెందిన లోకమని నాగరాజు (35), భార్య లోకమని సుజాత (32), లు 15 సంవత్సరాల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వీరు మేడిపల్లి మండల పరిధిలోని నారపల్లిలో ఉన్న మహాలక్ష్మి పురం కాలనీ నివాసం ఉంటున్నారు. భార్య చెరుకు రసం బండి, భర్త ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి ముగ్గురు ఆడపిల్లలు. పెద్దకూతురు అక్షిత (13), 8 వ తరగతి, రెండో కుమార్తె ఉదయశ్రీ (11) 6 వ తరగతి, చిన్న కూతురు వర్షిణి (6) 1 వ తరగతి నారపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. అయితే ఇటీవల కాలంలో భార్యపై అనుమానం పెరగడంతో భార్య భర్తలు మధ్య గొడవలు ఎక్కువయ్యాయి. బుధవారం పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించారు. రాత్రంతా ఇద్దరు గొడవ పడుతూ ఉండడంతో సుజాత మనస్థాపానికి గురై తన ముగ్గురు పిల్లలతో కలిసి నారపల్లి చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషయాన్ని స్థానికులు గమనించి వీరిని కాపాడే ప్రయత్నం చేసి ఇద్దరు పిల్లలను రక్షించారు. అయితే తల్లి సుజాత, చిన్న కుమార్తె వర్షిణి నీటిలో మునిగి చనిపోయారు. మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు పిల్లలను కూడా గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అయినప్పటికీ ఆ ఇద్దరి పిల్లల పరిస్థితి విషమంగానే ఉన్నట్లు మృతురాలి బంధువులు తెలిపారు. సుజాత బంధువులు మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూములు ఇండ్లు ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా



తొర్రూర్ మే 15(క్విక్ టుడే న్యూస్



పట్టణ కేంద్రంలోని స్థానిక గోపాలగిరి రోడ్డుకు వెళ్లే మార్గంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన 240 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలతో కలిసి ధర్నాను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం తొర్రూర్ మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యుడు మహమ్మద్ యాకూబ్,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మార్క సాంబయ్యలు సంయుక్తంగా మాట్లాడుతూ..పట్టణ కేంద్రంలోని స్థానిక గోపలగిరి మార్గానికి వెళ్లే రోడ్డులో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అర్హులైన నిరుపేదల కోసం240 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇవ్వకుండా పేదలను పూర్తిగా విస్మరించిందని తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు తన మేనిఫెస్టో టిఆర్ఎస్ ప్రభుత్వం పేదల కోసం నిర్వహించినటువంటి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను తక్షణమే పేదలకు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి 18 నెలలు అవుతున్నప్పటికీ నిరుపేదలకు పంచకుండా చోద్యం చూడడం ఎంతవరకు సమంజసమని పేర్కొంటూ ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అర్హులైన నిరుపేదలను గుర్తించి తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని కోరుతూ నిరుపయోగంగా ఉన్నటువంటి ఈ ఇళ్లలో అసాంఘిక కార్యక్రమాలు, మందుబాబులకు అడ్డగా మారిందని ఆరోపిస్తూ సంబంధిత అధికారులు వెంటనే డబుల్ బెడ్ రూములను అర్హులైన నిరుపేదలకు పంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇళ్లను పంచని లేనియెడల దశలవారీగా సిపిఎం ఆధ్వర్యంలో నిరుపేదలను ఐక్యం చేసి ధర్నాలను,రాస్తారోకోలను చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు డోనక దర్గయ్య,సీఐటీయూ మండల ప్రధాన కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్, మండల కమిటీ సభ్యుడు రవి,నిరుపేద అర్హులు శ్రీలత,శోభ,వరలక్ష్మి, షమీనా, శ్రీరామ్ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ రద్దుచేసి.. 44 కార్మిక చట్టాలను అమలు చేయాలి

**ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఓమ బిక్షపతి, సిఐటియు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్.**

**మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గోడపత్రికల ఆవిష్కరణ.**



తొర్రూరు మే 15(క్విక్ టుడే న్యూస్)

కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణి అవలంబిస్తూ తీసుకువచ్చిన నాలుగు నల్ల చట్టాలను రద్దుచేసి 44 రకాల కార్మిక చట్టాలను అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఓమ బిక్షపతి, సిఐటియు తొర్రూరు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం ముందు మే 20న జాతీయ రాష్ట్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గోడపత్రికలను కరపత్రలను ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఓమ బిక్షపతి, జమ్ముల శ్రీనివాస్ లు మాట్లాడుతూ..కేంద్రంలో మూడవసారి అధికారానికి వచ్చిన బిజెపి ప్రభుత్వం అత్యధిక శాతం శ్రామిక ప్రజల జీవితాలు వారి జీవనోపాధిపై దాడి చేస్తుందని.. పేదరికం ఆకలి పోషకాహార లోపం నిరుద్యోగఆకాశాన్ని అంటుతున్న ధరలను పెంచి కార్పొరేట్ మరియు బడా వ్యాపార సంస్థలకు లాభాలు చేకూర్చేలా బిజెపి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం ఆలంబిస్తున్న తీరును మార్చుకొని నల్ల చట్టాలను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలుకై మే 20న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులు కర్షకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బొల్లం అశోక్, మహమ్మద్ యాకూబ్, కార్మిక సంఘాల నాయకులు వెంకటేశ్వర్లు, ఎస్ వీరయ్య, ఇసం పెళ్లి యాకన్న, ఎం మల్లయ్య, సిహెచ్ సురేష్, బిక్షపతి, మహేందర్, వెంకన్న, నరసింహ,రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో ఉత్తమ అధికారి జియావుద్దీన్



**ఆర్టీసీ డిప్యూటీ సీఈఓ తిరుపతమ్మ, బి మీనా**

హైద్రాబాద్, మే 15 (క్విక్ టుడే న్యూస్):

విధి నిర్వహణనే కర్తవ్యంగా క్రమ శిక్షణతో పని చేసి అందరి మన్ననలను పొందిన ఉత్తమ అధికారి మహ్మద్ జియావుద్దిన్ అని డిప్యూటీ సీఈఓ తిరుపతమ్మ, బి మీనా తెలిపారు. సికింద్రాబాద్ లోని ఆర్టీసీ డిప్యూటీ సీఈఓ కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్(ఫైనాన్స్) గా పని చేస్తున్న మహ్మద్ జియావుద్దిన్ అకౌంట్స్ అధికారిగా పదోన్నతి పొంది కరీంనగర్ కు బదిలీ కావటంతో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఉద్యోగుల సమస్యలను సత్వరం పరిష్కరించటంతో పాటు తోటి ఉద్యోగులను కుటుంబ సభ్యులతో సమానంగా భావిస్తు అందరి మన్ననలు పొందిన ఆదర్శ ఉద్యోగి జియావుద్దిన్ అని కొనియాడారు. ఆర్టీసీ సంస్థనే ప్రాణంగా భావించి అభివృద్ధే లక్ష్యంగా చిరునవ్వుతో సమస్యలను పరిష్కరించే ఉత్తమ అధికారి జియావుద్దిన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది బండి స్వామి, వెంకటయ్య, నీల శ్రీశైలం, నిరంజని, అబ్బయ్య, సత్తయ్య, చారి, విష్ణు దాసు, తదితరులు పాల్గొన్నారు.